నో టి ఫి కే ష న్స్

ప్రభుత్వ ఉద్యోగాలు

114 సీనియర్ రెసిడెంట్ పోస్టులు

రాజస్థాన్ రాష్ట్రం జోధ్‌పూర్‌లోని ఎయిమ్స్ ఒప్పంద ప్రాతిపదికన 114 సీనియర్ రెసిడెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
విభాగాలు: అనస్థీషియాలజీ అండ్ క్రిటికల్ కేర్, అనాటమీ, బయోకెమిస్ట్రీ, డెంటిస్ట్రీ, డెర్మటాలజీ, డయాగ్నోస్టిక్ అండ్ ఇంటర్వెన్షనల్ రేడియాలజీ, ఫోరెన్సిక్ మెడిసిన్ అండ్ టాక్సికాలజీ, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్, మైక్రోబయాలజీ, న్యూక్లియర్ మెడిసిన్, ఆప్తల్మాలజీ
అర్హత: మెడికల్ పీజీ ఎంఎస్, ఎండీ, డీఎన్‌బీ, ఎండీఎస్, పీహెచ్‌డీ.
వయసు: 45 సంవత్సరాలు మించకూడదు.
దరఖాస్తు రుసుము: రూ.1,000 (ఎస్సీ, ఎస్టీలకు రూ.800; దివ్యాంగులకు ఫీజు మినహాయింపు).
ఎంపిక: రాత పరీక్ష, అకడమిక్ రికార్డు, ఇంటర్వ్యూ ఆధారంగా.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 03-02-2023.
వెబ్‌సైట్: https://www.aiimsjodhpur.edu.in/index.php

ఎఫ్‌టీఐఐ-పుణెలో 30 వివిధ ఖాళీలు

పుణెలోని ఫిల్మ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌టీఐఐ) 30 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: ప్రొఫెసర్లు, ఇంజినీర్లు, చీఫ్ లైబ్రేరియన్, రిసెర్చ్ ఆఫీసర్లు.
విభాగాలు: ఫిల్మ్ డైరెక్షన్, టీవీ టెక్నికల్ మేనేజ్‌మెంట్, టీవీ ప్రొడక్షన్, టీవీ ఇంజినీరింగ్, సినిమాటోగ్రఫీ, మ్యూజిక్ తదితరాలు.
అర్హత: పోస్టును బట్టి సంబంధిత స్పెషలైజేషన్‌ను అనుసరించి డిగ్రీ/ డిప్లొమా/ మాస్టర్స్‌డిగ్రీ/ ఎంఎస్సీ/ పీజీ.
వయసు: 30-50 ఏళ్లు ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.1000
ఎంపిక: ఇంటర్వ్యూలో మెరిట్ ఆధారంగా.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 14.02.2023
వెబ్‌సైట్: https://www.ftii.ac.in/vacancies/year/2022

ఆన్‌లైన్ ఇంటర్వ్యూ

టెక్నికల్ అసిస్టెంట్, ఎస్ఆర్ఎఫ్‌లు

హైదరాబాద్‌లోని ఐసీఏఆర్- ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రిసెర్చ్ ఒప్పంద ప్రాతిపదికన టెక్నికల్ అసిస్టెంట్, ఎస్ఆర్ఎఫ్ తదితర ఖాళీల భర్తీకి ఆన్‌లైన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
● టెక్నికల్ అసిస్టెంట్: 02 ● సీనియర్ రిసెర్చ్ ఫెలో: 03
● ఇన్ఫర్మేషన్ టెక్నాలజిస్ట్/ ఎంఐఎస్: 01 ● ప్రాజెక్ట్ కోఆర్డినేటర్-2: 01
అర్హత: సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీ, పీజీ డిప్లొమాతో పాటు పని అనుభవం.
వయసు: 35 సంవత్సరాలు మించకూడదు.
దరఖాస్తు పంపాల్సిన ఈ-మెయిల్: iimrfpo@gmail.com
దరఖాస్తుకు చివరి తేదీ: 25-01-2023.
ఆన్‌లైన్ ఇంటర్వ్యూ తేదీ: 30-01-2023.
వెబ్‌సైట్: https://www.millets.res.in/ad.php

వాక్ ఇన్ ఇంటర్వ్యూ

ఐఎఫ్‌బీ-హైదరాబాద్‌లో...

హైదరాబాద్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్ బయోడైవర్సిటీ (ఐఎఫ్‌బీ) 5 జూనియర్ రిసెర్చ్‌ఫెలో, ప్రాజెక్ట్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: పోస్టును అనుసరించి బీఎస్సీ/ ఎంఎస్సీ (బోటనీ/ ఫారెస్ట్రీ / అగ్రికల్చర్/ మైక్రోబయాలజీ స్పెషలైజేషన్ / ప్లాంట్ పాథాలజీ/ మైకాలజీ తదితరాలు).
వయసు: 28 ఏళ్లు మించకూడదు.
ఇంటర్వ్యూ వేదిక: Institute of Forest Biodiversity sIFBz, Dulapally, Kompally sS.O.z, Hyderabad, Telangana - 500 100.
ఇంటర్వ్యూ తేదీ: 23.01.2023
వెబ్‌సైట్: https://ifb.icfre.gov.in/vacancy

అప్రెంటిస్‌షిప్

హెచ్‌పీసీఎల్, విశాఖ రిఫైనరీలో..

విశాఖపట్నంలోని హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, విశాఖ రిఫైనరీ 100 ఇంజినీరింగ్ విభాగాల్లో గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ ట్రైనీ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: మెకానికల్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్, కెమికల్ ఇంజినీరింగ్, సివిల్ ఇంజినీరింగ్, ఇన్‌స్ట్రుమెంటేషన్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, పెట్రోకెమికల్ ఇంజినీరింగ్, సేఫ్టీ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్, ఆయిల్ టెక్నాలజీ, ఫుడ్ టెక్నాలజీ అండ్ పెట్రోలియం ఇంజినీరింగ్.
అర్హత: 60 శాతం మార్కులతో ఇంజినీరింగ్ గ్రాడ్యుయేషన్.
వయసు: 07-01-2023 నాటికి 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.
నెలవారీ స్టైపెండ్: రూ.25,000.
ఎంపిక: ఇంజినీరింగ్ మార్కులు, ఇంటర్వ్యూ స్కోరు ఆధారంగా.
ఎన్ఏటీఎస్ పోర్టల్‌లో ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 14-01-2023.
వెబ్‌సైట్: http://portal.mhrdnats.gov.in/

అడుగులో అండగా... కొలువులు దండిగా!

ఫుట్‌వేర్ డిజైన్ కోర్సులు

మన ప్రతి అడుగులోనూ అండగా నిలిచే పాదరక్షలు సౌకర్యంతోపాటు హుందాతనాన్నీ జోడిస్తాయి. చిన్న, పెద్ద.. పేద, ధనిక అన్ని వయసులు, వర్గాల వారికీ సేవలు అందిస్తాయి. కోరుకున్న రీతుల్లో.. సందర్భానికి తగ్గట్టుగా, ఆకర్షణీయంగా ఇవి రూపొంది, అందరినీ ఆకట్టుకుంటున్నాయి. పాదరక్షల తయారీలో ఎందరో నిపుణుల సృజన, శ్రమ కీలకం. ఈ విభాగంలో సేవలందించడానికి కొన్ని ప్రత్యేక కోర్సులున్నాయి. వీటి కోసమే కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తోన్న ఫుట్‌వేర్ డిజైన్ అండ్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ (ఎఫ్‌డీడీఐ) ఏర్పాటైంది. ఈ సంస్థకు హైదరాబాద్‌తో పాటు దేశవ్యాప్తంగా 12 కేంద్రాలున్నాయి. ఇవన్నీ యూజీ, పీజీ స్థాయిలో కోర్సులు అందిస్తున్నాయి. ఆల్ ఇండియా స్కిల్ టెస్టు (ఏఐఎస్‌టీ)లో చూపిన ప్రతిభతో ప్రవేశం లభిస్తుంది. ఇటీవలే ఆ ప్రకటన వెలువడింది.

కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఫుట్‌వేర్ డిజైన్ అండ్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ (ఎఫ్‌డీడీఐ) 1986లో ఏర్పాటైంది. ఫుట్‌వేర్, ఫ్యాషన్, రిటైల్, లెదర్ యాక్సెసరీలు, లైఫ్‌స్టైల్ ఉత్పత్తుల్లో అర్హులకు శిక్షణ నిర్వహించడం, నాణ్యమైన మానవ వనరులను పరిశ్రమలకు అందించడం, వాటిద్వారా మన్నికైన వస్తువులు రూపొందించి, ప్రపంచ మార్కెట్‌లో భారత్ వాటా పెరిగేలా చూడటం.. దీని లక్ష్యాలు. 2017లో ఇది జాతీయ ప్రాధాన్య సంస్థగా గుర్తింపు పొందింది. దీనికి.. హైదరాబాద్, నోయిడా, రోహ్‌తక్, కోల్‌కతా, ఫుర్సత్‌గంజ్, చెన్నై, జోధ్పూర్, చింద్వారా, పట్నా, చండీగఢ్, గుణ, అంక్లేశ్వర్‌ల్లో క్యాంపస్‌లు ఉన్నాయి.

వీటిలో పాదరక్షలు, లెదర్ ఉత్పత్తుల తయారీ, వాటి విక్రయాలకు సంబంధించి బ్యాచిలర్, మాస్టర్ డిగ్రీలను అందిస్తున్నారు. యూజీ, పీజీల్లో అన్ని సంస్థల్లోనూ 2300 సీట్లు ఉన్నాయి. వీటికి 230 ఎన్ఆర్ఐ, ఇండస్ట్రీ స్పాన్సర్డ్ సీట్లు అదనం. వీటిలో ప్రవేశం ఏఐఎస్‌టీతో లభిస్తుంది. యూజీ, పీజీ కోర్సులకు ప్రత్యేకంగా పరీక్షలు ఉంటాయి. వీటిని ఆఫ్‌లైన్‌లో నిర్వహిస్తారు. ఈ పరీక్షల స్కోరుతో కౌన్సెలింగ్ ద్వారా సీట్లు నింపుతారు.

ఇవీ ప్రత్యేకతలు

✦ పాద రక్షలు, తోలు ఉపకరణాలు, జీవన శైలి ఉత్పత్తులకు సంబంధించి ఉన్నత విద్య అందిస్తోన్న ప్రపంచ స్థాయి మేటి మూడు సంస్థలు/ విశ్వవిద్యాలయాల్లో ఎఫ్‌డీడీఐ ఒకటిగా గుర్తింపు పొందింది.

✦ పాదరక్షల ఉత్పత్తిలో మన దేశం రెండో స్థానంలో దూసుకుపోతోంది. తోలు వస్త్రాల ఎగుమతుల్లో ద్వితీయ, తోలు ఉత్పత్తుల ఎగుమతుల్లో ఐదో స్థానం మనదే. దేశ జీడీపీలో ఫుట్‌వేర్ పరిశ్రమ 2 శాతం వాటాతో 20 లక్షల మందికి ఉపాధి కల్పిస్తోంది. ఈ విభాగం 2030 నాటికి 30 యూఎస్ బిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా.

కోర్సులు..సీట్లు

యూజీ

✦ బ్యాచిలర్ ఆఫ్ డిజైన్: ఫుట్‌వేర్ డిజైన్ అండ్ ప్రొడక్షన్-760, లెదర్ గూడ్స్ అండ్ యాక్సెసరీస్ డిజైన్-180, ఫ్యాషన్ డిజైన్-700 సీట్లు ఉన్నాయి. ఈ కోర్సులను నాలుగేళ్ల వ్యవధితో అందిస్తున్నారు. బీబీఏ: రిటైల్ అండ్ ఫ్యాషన్ మర్చండైజ్-240 సీట్లు ఉన్నాయి. కోర్సు వ్యవధి మూడేళ్లు.

అర్హత: బ్యాచిలర్ కోర్సుల్లో ప్రవేశానికి ఇంటర్ ఉత్తీర్ణులు, ప్రస్తుతం ద్వితీయ సంవత్సరం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.

పీజీ

✦ **మాస్టర్ ఆఫ్ డిజైన్:** ఫుట్‌వేర్ డిజైన్ అండ్ ప్రొడక్షన్ 120 సీట్లు ఉన్నాయి. రెండేళ్ల వ్యవధితో దీన్ని అందిస్తున్నారు.

అర్హత: ఫుట్‌వేర్ / లెదర్ గూడ్స్ అండ్ యాక్సెసరీస్ డిజైన్ / డిజైన్ / ఇంజినీరింగ్ / ప్రొడక్షన్/ టెక్నాలజీల్లో బ్యాచిలర్ డిగ్రీ కోర్సులు పూర్తిచేసుకున్నవారు, ప్రస్తుతం చివరి ఏడాది కోర్సులు చదువుతున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు.

✦ ఎంబీఏ (రిటైల్ అండ్ ఫ్యాషన్ మర్చెండైజ్)లో 300 సీట్లు ఉన్నాయి. కోర్సు వ్యవధి రెండేళ్లు.

అర్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులు, చివరి ఏడాది కోర్సులు చదువుతున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు.

పరీక్ష ఇలా

యూజీ, పీజీ పరీక్షలను ఆఫ్‌లైన్‌లోనే విడిగా నిర్వహిస్తారు. ప్రశ్నపత్రం ఆంగ్ల మాధ్యమంలో ఉంటుంది. ఒక్కో పరీక్ష వ్యవధి 3 గంటలు.

యూజీ: 200 మార్కులకు ప్రశ్నపత్రం ఉంటుంది. 4 సెక్షన్ల నుంచి మొత్తం 150 ప్రశ్నలు వస్తాయి. మొదటి సెక్షన్ క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్‌లో 25 ప్రశ్నలు అడుగుతారు. రెండో సెక్షన్‌లో కాంప్రహెన్షన్ నుంచి 10, గ్రామర్ యూసేజ్...తదితరాల నుంచి 30 ప్రశ్నలు ఉంటాయి. మూడో సెక్షన్ జనరల్ అవేర్‌నెస్ విభాగంలో 35 ప్రశ్నలు వస్తాయి. నాలుగో సెక్షన్‌లో బిజినెస్ ఆప్టిట్యూడ్ నుంచి 25, డిజైన్ ఆప్టిట్యూడ్ నుంచి 25 ప్రశ్నలు ఉంటాయి. మొదటి మూడు సెక్షన్లలో ఒక్కో ప్రశ్నకు ఒక మార్కు. చివరి సెక్షన్‌లో ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు.

పీజీ: ఈ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే పరీక్షలో 4 సెక్షన్ల నుంచి 175 ప్రశ్నలు వస్తాయి. వీటికి 200 మార్కులు కేటాయించారు. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్‌లో 25 ప్రశ్నలు 50 మార్కులకు, ఇంగ్లిష్ కాంప్రహెన్షన్ అండ్ ఎనలిటికల్ ఎబిలిటీ 50 ప్రశ్నలకు 50 మార్కులు, జనరల్ నాలెడ్జ్ అండ్ కరంట్ అఫైర్స్ 50 ప్రశ్నలు 50 మార్కులు, మేనేజ్‌మెంట్ ఆప్టిట్యూడ్ టెస్టు, ఎనలిటికల్ ఎబిలిటీ 50 ప్రశ్నలు 50 మార్కులకు ఉంటాయి.

పాత ప్రశ్నపత్రాలు గమనించి, సన్నద్ధమైతే ఈ పరీక్షను సులువుగానే ఎదుర్కోవచ్చు. ప్రశ్నలు మరీ అంత కఠినంగా ఉండవు. పోటీ పరిమితమే. అందువల్ల ఈ కోర్సులపై ఆసక్తి ఉన్నవారు మాదిరిగా శ్రమిస్తే చాలు సీటు పొందడం తేలికే. మొదట ఏర్పాటైన నోయిడా క్యాంపస్‌కు అభ్యర్థులు తొలి ప్రాధాన్యమిస్తున్నారు.

ఏం నేర్పుతారంటే.

కోర్సుల్లో భాగంగా వివిధ పదార్థాలు, ఉత్పత్తులు ఉపయోగించి పాదరక్షలు, తోలు ఉత్పత్తులు, జీవన శైలి ఉపకరణాలు ఎలా తయారు చేయాలో నేర్పిస్తారు. యంత్రాల సాయంతో వాటిని డిజైన్ చేయిస్తారు. వినియోగదారుల అవసరాలపై అవగాహన కల్పించి, అందుకు అనుగుణంగా ఉత్పత్తులు సృష్టించడంపై దృష్టి సారిస్తారు. వీటితో పాటు రిటైల్ మేనేజ్‌మెంట్, కన్జ్యూమర్ బిహేవియర్, రిటైల్ కమ్యూనికేషన్, కస్టమర్ రిలేషన్‌షిప్ మేనేజ్‌మెంట్, రిటైల్ ఆపరేషన్, మార్కెటింగ్, బ్రాండ్ మేనేజ్‌మెంట్, సేల్స్ మేనేజ్‌మెంట్, బేసిక్ కంప్యూటర్ నాలెడ్జ్...తదితర అంశాల్లో అవగాహన కల్పిస్తారు.

అవకాశాలిక్కడ..

ఎఫ్‌డీడీఐ సంస్థల్లో డిజైన్ కోర్సులు పూర్తిచేసినవారికి ఎక్కువగా పాదరక్షలు, దుస్తులు, లెదర్ ఉత్పత్తులు తయారు చేసే సంస్థల్లో ఉద్యోగాలు దక్కుతున్నాయి.

✦ బీబీఏ, ఎంబీఏతో.. ఏరియా మేనేజర్, ఫ్లోర్ మేనేజర్, స్టోర్ మేనేజర్, మేనేజ్‌మెంట్ ట్రెయినీ మొదలైన హోదాలతో పాదరక్షలు, తోలు ఉపకరణాలు విక్రయించే సంస్థలు, రిటైల్ చెయిన్లలో ఎక్కువ ఉద్యోగాలు లభిస్తున్నాయి.

✦ విస్తృత అవకాశాలు కార్పొరేట్ రిటైల్ దుకాణాల్లో లభిస్తాయి.

✦ ఫుట్‌వేర్ డిజైన్ కోర్సులు పూర్తిచేసుకున్నవారికి.. పాదరక్షల తయారీ విభాగంలోని ఉద్యోగాలతోపాటు పాదరక్షలు విక్రయించే కొలువులూ దక్కుతాయి.

✦ అడిడాస్, యార్క్షన్, బాటా, ప్యూమా, ఫ్యూచర్ గ్రూప్, గ్లోబస్, ఖాదిమ్స్, లైఫ్‌స్టైల్, ల్యాండ్‌మార్క్, మ్యాక్స్, రీబక్, లిబర్టీ, రిలయన్స్ రిటైల్, వెస్ట్‌సైడ్, ఉడ్‌ల్యాండ్, వీకేసీ, షాపర్స్ స్టాప్, ప్యాంటలూన్స్, ..మొదలైన సంస్థలు క్యాంపస్ నియామకాల ద్వారా ఎఫ్‌డీడీఐ విద్యార్థులకు ఆకర్షణీయ వేతనంతో ఉద్యోగాలు అందిస్తున్నాయి.

✦ ఫ్యాషన్ డిజైన్ కోర్సులు చదివినవారు కాస్ట్యూమ్ డిజైనర్, ఫ్యాషన్ కన్సల్టెంట్, పర్సనల్ స్టైలిస్ట్, ఫ్యాషన్ మర్చండైజర్, ఫ్రీలాన్స్ డిజైనర్..తదితర హోదాలతో రాణించవచ్చు. కార్పొరేట్ దుస్తుల తయారీ కంపెనీల్లో అవకాశాలు లభిస్తాయి.

ముఖ్య సమాచారం

ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: ఏప్రిల్ 30

దరఖాస్తు ధర: ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు రూ.300. మిగిలిన అందరికీ రూ.600.

పరీక్ష తేదీ: జూన్ 18

తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, విశాఖపట్నం.

వెబ్‌సైట్: https://fddiindia.com/

పక్కవాళ్లకు నేర్పిస్తే... మనకూ మంచిదే!

బాగా చదివేవారిని ఇతర విద్యార్థులు తమకూ నేర్పించమనీ, సందేహాలు తీర్చమనీ అడుగుతుంటారు. వారు కూడా ఓపిగ్గా తమకు తెలిసిన విషయాలు చెబుతుంటారు. కానీ తెలుసా... ఇలా చెప్పడం వల్ల వారికి మరింతగా సబ్జెక్టుపై పట్టు వచ్చేస్తుంది. పక్కవాళ్లకు చెప్పడం వల్ల నేర్చుకునేవారి కంటే నేర్పించేవారికే ఎక్కువ లాభాలని పరిశోధనలు చెబుతున్నాయి!

దీన్ని శాస్త్రీయంగా ప్రొటెజె ఎఫెక్ట్ అంటున్నారు. మనకేదైనా అంశం బాగా తెలియాలి అనుకుంటే.. ఒకసారి నేర్చుకున్నాక వేరే వాళ్లకు అర్థమయ్యేలా వివరించేందుకు ప్రయత్నించాలి. ఆ క్రమంలో మన మెదడు ఆ విషయాన్ని తెలుసుకోవడంలో పూర్తిగా నిమగ్నం కావడమే కాదు, అన్నికోణాల నుంచీ దాని గురించి ఆలోచిస్తుంది. కేవలం చదివి గుర్తుపెట్టుకునేదానికీ, ఇలా విశ్లేషణాత్మక ధోరణిలో సాధన చేసేదానికీ చాలా తేడా ఉంటుంది. దానివల్ల తెలియకుండానే ఆ అంశాలపై మనకు పట్టు లభిస్తుంది.

« ఇది కేవలం చదువు, పుస్తకాలకే పరిమితం కాదు, హాబీలు - పని... ఏదైనా సరే మనం బాగా నేర్చుకోవాలంటే ముందు అవతలివారికి బాగా చెప్పగలిగేలా సాధన చేయాలి.

« దీనివల్ల మెదడులో మెటాకాగ్నిటివ్ ప్రాసెసింగ్ వేగవంతమవుతుంది. మోటార్ లెర్నింగ్, ఇన్ఫర్మేషన్ ప్రాసెసింగ్ ఎక్కువవుతుంది. నేర్చుకోవడంలో వందశాతం నిమగ్నమవుతాం. ప్రభావవంతమైన లెర్నింగ్ స్ట్రాటజీలు అనుసరించడంతోపాటు తరిగిపోని ప్రేరణ, ఆసక్తి చూపగలుగుతాం. అంతేకాదు... ఇది ఆరోగ్యకరమైన పోటీతత్వాన్ని పెంచుతుందట. పరీక్షల్లో మెరుగ్గా జవాబులు రాసేందుకు, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకునేందుకు, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు అలవడేందుకు సహకరిస్తుందట. అందుకే ఒక్కరే చదివేటప్పుడైనా సరే... వేరే వాళ్లకు ఎలా అయితే వివరిస్తారో అలా చదివేందుకు ప్రయత్నించాలి. కుదిరితే పక్కవారికి అర్థమయ్యేలా చెప్పాలి.

తాజా ఇంటర్న్‌షిప్‌లు

వర్క్ ఫ్రమ్ హోమ్

మీడియా అండ్ పబ్లిక్ రిలేషన్స్ (పీఆర్)
సంస్థ: మీడియస్ టెక్నాలజీస్
స్టైపెండ్: నెలకు రూ.5,000
దరఖాస్తు గడువు: 20.01.2023
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడం, రాయడం, ఎంఎస్-ఎక్సెల్ నైపుణ్యాలు
☛ internshala.com/i/b7a615

బిజినెస్ డెవలప్‌మెంట్ (సేల్స్)
సంస్థ: ఇండిగో టేప్స్
స్టైపెండ్: నెలకు రూ.3,500
దరఖాస్తు గడువు: 26.01.2023
అర్హతలు: డిజిటల్ మార్కెటింగ్, ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్-వర్డ్, సేల్స్ అండ్ మార్కెటింగ్, సేల్స్‌ఫోర్స్, సోషల్ మీడియా మార్కెటింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/004df3

హైదరాబాద్‌లో...

ఔట్‌బౌండ్ మార్కెటింగ్
సంస్థ: రామ్ గ్రూప్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: 20.01.2023
అర్హతలు: సేల్స్, సేల్స్ అండ్ మార్కెటింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/f3db9d

మైక్రోటాస్కింగ్... చేద్దామా!

మనకు మల్టీ టాస్కింగ్ తెలుసు... ఒకే సమయంలో అధిక పనులు చేయడం. మరి మైక్రో టాస్కింగ్ అంటే ఏంటో తెలుసా? విద్యార్థులకు పనికొచ్చేలా ఈ నమూనాను ఎలా అర్థం చేసుకోవాలంటే...

చేయాల్సిన మొత్తం పనిని వీలైనంత చిన్న చిన్న భాగాలుగా విడగొట్టి ప్రతిదాన్నీ వందశాతం కచ్చితత్వంతో చేసేందుకు ప్రయత్నించడమే మైక్రోటాస్కింగ్. ఉదాహరణకు ఇవాళ మీరో చాప్టర్ పూర్తిగా చదవాలి అనుకున్నారనుకుందాం. దాన్ని పూర్తిచేసే క్రమంలో ఒక్కో చోట, ఒక్కో సమయంలో మీ ఏకాగ్రత ఒక్కో విధంగా ఉంటుంది. మొదటి ప్రశ్న చదివినంత బాగా చివరిది చదవలేకపోవచ్చు. పని అంతా ఏకమొత్తంలో చేయడం వల్ల కలిగే ఇబ్బంది ఇది.

★ కానీ మైక్రోటాస్కింగ్‌లో ఇలా ఉండదు. ఒక చాప్టర్ చదవాలి అనుకుంటే... ఉన్న ప్రశ్నలు - జవాబులు, అదనపు పాయింట్లు... ఇలా ప్రతిదీ ఒక టాస్క్. ప్రతి టాస్క్ పూర్తిచేశాక ఎప్పటికప్పుడు అందులో మనం పర్‌ఫెక్ట్‌గా ఉన్నామా లేదా అనేది సరిచూసుకుంటాం. ప్రతీ టాస్క్ పూర్తయ్యాక ఐదు, పది నిమిషాల విరామం తీసుకుంటాం. దీనివల్ల మొత్తం అన్నీ పూర్తయ్యే సమయానికి ఆ చాప్టర్ మీద పూర్తిస్థాయిలో పట్టు సంపాదించి ఉంటాం. ఎక్కువ కాలం గుర్తుంటుంది కూడా. మీరు కూడా ఈ విధానం ఎలా ఉంటుందో ఒకసారి చెక్ చేసి చూడండి మరి!

బీఆర్‌ఓలో 567 ఉద్యోగాలు

న్యూదిల్లీలోని బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ (బీఆర్ఓ) నుంచి నియామక ప్రకటన వెలువడింది. వెహికల్ మెకానిక్, ఆపరేటర్ కమ్యూనికేషన్, ఎంఎస్‌డబ్ల్యూ మేసన్ మొదలైన 567 పోస్టులను భర్తీ చేయనున్నారు. అర్హులైన పురుష అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేయాలి. రాత పరీక్ష, ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్, ప్రాక్టికల్ టెస్ట్ (ట్రేడ్ టెస్ట్) ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

ప్రకటించిన ఖాళీల్లో రేడియో మెకానిక్-2, ఆపరేటర్ కమ్యూనికేషన్-154, డ్రైవర్ మెకానికల్ ట్రాన్స్‌పోర్ట్ (ఓజీ)-9, వెహికల్ మెకానిక్-236, ఎంఎస్‌డబ్ల్యూ డ్రిల్లర్-11, ఎంఎస్‌డబ్ల్యూ మేసన్-149, ఎంఎస్‌డబ్ల్యూ పెయింటర్-5, ఎంఎస్‌డబ్ల్యూ మెస్ వెయిటర్-1 పోస్టులున్నాయి. మొత్తం 567 పోస్టుల్లో అన్‌రిజర్వ్‌డ్‌కు 244, ఎస్సీకి 92, ఎస్టీకి 30, ఓబీసీకి 148, ఈడబ్ల్యూఎస్‌కు 53 కేటాయించారు.

పోస్టును అనుసరించి మెట్రిక్యులేషన్, ఐటీఐ పాసవ్వాలి. డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలి.

వయసు: రేడియో మెకానిక్, ఆపరేటర్ (కమ్యూనికేషన్), డ్రైవర్ మెకానికల్ ట్రాన్స్‌పోర్ట్ (ఆర్డినరీ గ్రేడ్), వెహికల్ మెకానిక్ పోస్టులకు అభ్యర్థుల వయసు 18 నుంచి 27 సంవత్సరాల మధ్య ఉండాలి. మల్టీస్కిల్డ్ వర్కర్ డ్రిల్లర్, మల్టీస్కిల్డ్ వర్కర్ మేసన్, మల్టీస్కిల్డ్ వర్కర్ పెయింటర్, మల్టీస్కిల్డ్ వర్కర్ మెస్ వెయిటర్ ఈ పోస్టులకు అభ్యర్థుల వయసు 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి. గరిష్ఠ వయసులో ఎస్సీ/ ఎస్టీలకు 5 ఏళ్లు, ఓబీసీలకు 3 ఏళ్లు, ఎక్స్-సర్వీస్‌మెన్‌లకు 3 ఏళ్లు, పీడబ్ల్యూడీలకు 10 ఏళ్ల సడలింపు ఉంటుంది.

రాత పరీక్షలో...

● రేడియో మెకానిక్ అభ్యర్థులకు ఎలక్ట్రానిక్ సర్క్యూట్స్, వైర్‌లెస్ ఎక్విప్‌మెంట్స్ ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్, 10 లైన్స్ స్విచ్ బోర్డ్ ఆపరేషన్, ఛార్జింగ్, బ్యాటరీస్ ఆపరేషన్, రేడియో మెకానిజం ప్రిన్సిపల్స్, మోర్స్ కోడ్ నాలెడ్జ్, జనరల్ నాలెడ్జ్ అంశాలపై ప్రశ్నలు ఉంటాయి.

● ఆపరేటర్ కమ్యూనికేషన్ పోస్టుకు టెలి కమ్యూనికేషన్ ఎక్విప్‌మెంట్ ఇన్‌స్పెక్షన్ మెయింటెనెన్స్ అండ్ రిపేర్, టెలి కమ్యూనికేషన్ ఎక్విప్‌మెంట్స్, టెలి కమ్యూనికేషన్ ఎక్విప్‌మెంట్స్ ఇన్‌స్టలేషన్, క్యారియర్, వైర్‌లెస్ అండ్ లైన్ థియరీ, కండెన్సర్స్ అండ్ వాల్వ్ థియరీ, వైర్‌లెస్ వేవ్స్ ప్రాపగేషన్, ట్రాన్స్‌మిటర్ అండ్ రిసీవర్, పవర్ సప్లయ్ సిస్టమ్, ఎక్స్ఛేంజ్ స్విచ్ బోర్డ్స్, రికార్డ్స్ మెయింటెనెన్స్, ఇంగ్లిష్ (పదోతరగతి స్థాయి), జనరల్ నాలెడ్జ్ అంశాల నుంచి ప్రశ్నలు అడుగుతారు.

● డ్రైవర్ మెకానికల్ ట్రాన్స్‌పోర్ట్ (ఆర్డినరీ గ్రేడ్) పోస్టుకు హెవీ/ లైట్ వెహికల్ మెయింటెనెన్స్, ఆయిల్స్/లూబ్రికెంట్స్ యూజ్, టైర్ రొటేషన్, రోడ్‌సైన్స్, ట్రాఫిక్ రూల్స్, టూల్స్ యూజ్, జనరల్ నాలెడ్జ్‌కు సంబంధించిన ప్రశ్నలు వస్తాయి.



● వెహికల్ మెకానిక్ పోస్టుకు పెట్రోల్/ డీజిల్ ఇంజిన్స్ ఆపరేషన్స్, ఫాల్ట్స్ చెకింగ్, ఇంజిన్ రిపేర్ అండ్ మెయింటెనెన్స్, ఫ్యూయల్ సిస్టమ్ రిపేర్ అండ్ మెయింటెనెన్స్, బ్రేక్ రిపేర్ అండ్ మెయింటెనెన్స్ క్లచ్ సిస్టమ్, చేసిస్ మొదలైన అంశాల నుంచి ప్రశ్నలు ఇస్తారు.

● మల్టీస్కిల్డ్ వర్కర్ డ్రిల్లర్ పోస్టుకు రాక్ డ్రిల్ ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్, హైడ్రాలిక్ జాక్ ఎక్విప్‌మెంట్స్ ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్, డ్రిల్ బిట్స్ నాలెడ్జ్, ఎక్విప్‌మెంట్స్ పీరియాడిక్ చెకింగ్, ఆయిల్స్/ లూబ్రికెంట్స్, సేఫ్టీప్రికాషన్స్, జనరల్‌నాలెడ్జ్ ప్రశ్నలు ఇస్తారు.

● మల్టీస్కిల్డ్ వర్కర్ మేసన్ పోస్టుకు కాంక్రీట్, కాంక్రీట్ మిక్సింగ్, బ్రిక్/ స్టోన్ మేసన్రీ వర్క్స్, ఫ్లోర్స్ రకాలు, పాయింటింగ్, సిమెంట్ మోర్టర్, దాని ఉపయోగాలు, ప్లాస్టరింగ్, స్టాగింగ్ అండ్ షట్టరింగ్, జీకే ప్రశ్నలుంటాయి.

● మల్టీస్కిల్డ్ వర్కర్ పెయింటర్ పోస్టుకు స్టెన్సిల్స్ కటింగ్, ఇంగ్లిష్ అండ్ హిందీ ఆల్ఫబెట్స్ లెటర్ రైటింగ్ అండ్ న్యూమరికల్స్ ఆఫ్ స్పెసిఫిక్ సైజ్, డ్రాయింగ్స్ మేకింగ్, పెయింటింగ్ అండ్ ఉడ్ పాలిషింగ్/వేనిషింగ్, డిఫరెంట్ టైప్స్ పెయింట్స్ నాలెడ్జ్, ప్రిపరేషన్ అండ్ స్టోరేజ్ ఆఫ్ పెయింట్స్ అండ్ వానిషెస్, జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలు అడుగుతారు.

● మల్టీస్కిల్డ్ వర్కర్ మెస్ వెయిటర్ పోస్టుకు రూమ్ మెయింటెనెన్స్, ఫుడ్ సర్వీస్, బేవరేజ్ సర్వీస్, జనరల్ నాలెడ్జ్ సంబంధిత ప్రశ్నలు ఇస్తారు.

దరఖాస్తు రుసుము: రూ.50. ఆన్‌లైన్ ద్వారా చెల్లించాలి. ఎస్సీ, ఎస్టీ దివ్యాంగ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంది.
దరఖాస్తు: ఆఫ్‌లైన్ ద్వారా 'కమాండెంట్, బీఆర్ఓ స్కూల్ అండ్ సెంటర్, డిఘి క్యాంప్, పుణె' చిరునామాకు పంపాలి. దరఖాస్తును ఉద్యోగ ప్రకటన వెలువడిన తేదీ నుంచి 45 రోజుల్లో రిజిస్టర్ పోస్టులో ఎక్నాలెడ్జ్‌మెంట్‌తో పంపాలి.

పరీక్ష కేంద్రం: ఫిజికల్ ఎఫిషియన్సీ, ప్రాక్టికల్ (ట్రేడ్, రిటెన్) టెస్టులను పుణెలోని బీఆర్ఓ స్కూల్ అండ్ సెంటర్‌లోనే నిర్వహిస్తారు. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో అభ్యర్థుల నివాస ప్రాంతానికి దగ్గరలోని కేంద్రాల్లో పరీక్షను జరుపుతారు.

● ఒక్కొక్కరూ ఎన్ని పోస్టులకైనా దరఖాస్తు చేయొచ్చు. అయితే ప్రతి పోస్టుకూ వేర్వేరుగా దరఖాస్తు నింపి, ఫీజు చెల్లించాలి.

● అన్‌రిజర్వ్‌డ్, ఈడబ్ల్యూఎస్, ఓబీసీ అభ్యర్థుల కనీసార్హత మార్కులు 50 శాతం. ఎస్సీ/ ఎస్టీ కేటగిరీకి చెంది అభ్యర్థులు 40 శాతం మార్కులు సాధిస్తే సరిపోతుంది.

● ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్‌లో అర్హత సాధించిన అభ్యర్థులను ప్రాక్టికల్ టెస్ట్‌కు ఎంపిక చేస్తారు. రాత, ట్రేడ్ పరీక్షల్లో ప్రతిభ ఆధారంగా తుది జాబితా రూపొందిస్తారు.

వెబ్‌సైట్: www.bro.gov.in